# యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | Epaper.yuvavelugu.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 17 శనివారం, సెప్టెంబర్ 19, 2026 , పేజీలు - 04 వెల: 2/-



యువ వెలుగు

తెలుగు దిన పత్రికలో పని చేయుటకు

రిపోర్టర్లు కావలెను

మండలం | నియోజకవర్గం | జిల్లా

వారీగా రిపోర్టర్లు కావలెను

9908 502 602


### మాకు మరో 9.56 లక్షల ఇళ్లు

# కేటాయించండి

## : కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్? యోజన పథకంలో భాగంగా రాష్ట్రానికి తొలి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే.తెలంగాణకు 2 లక్షల పీఎంఏవైజీ ఇళ్లుతెలంగాణలోని 11.56 లక్షల పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎం గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, 2 లక్షలు మంజూరు అయ్యాయి. మిగిలిన 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్రమంత్రికి వివరించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఎల్‌నినో నేపథ్యంలో తాగు నీరు, విద్యుత్ కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం ఇవ్వాలని



కోరారు. తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు తెలంగాణలో సన్నబియ్యాన్ని విజయవంతంగా పంపిణీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్?ను రైతులకు అందించి ప్రోత్సహిస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 250 ఎకరాల్లో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించేం దుకు సహకారం అందించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం జరుగుతండటంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హైదరాబాద్‌కు వచ్చారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### కేసీఆర్, హరీశ్ రావు భూములపై

# పూర్తి ఆధారాలు ఉన్నాయి

- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న



**హైదరాబాద్ :**తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్యబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యా సాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తా మని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంత కాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

### తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్ నీటి నిల్వలు

# భారీగా తగ్గాయి



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** తెలంగాణ ప్రజల ముందున్న ఎల్‌నినో సమస్యను అత్యంత తీవ్రంగా చూడాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎన్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై లఘు చర్చ మొదలైంది. మంత్రి ఉత్తమ్ చర్చను ప్రారంభించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య విరామాలు పెరగడం జరుగుతోందన్నారు. దీని ప్రభావంతో జలాశయాలు, చెరువుల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని తెలిపారు. రైతుల పంటలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ప్రజల తాగునీటి భద్రతపై ఒకేసారి ఒత్తిడి ఏర్పడుతోందన్నారు.ముఖ్యంగా విత్తనాలు వేసే కీలక సమయంలో వర్షం పడకపోవడం రైతుకు ప్రకృతి సమస్య మాత్రమే కాదని.. రైతు పెట్టుబడి, అప్పులు, కుటుంబ భవిష్యత్తుతో ముడిపడిన జీవన్మరణ సమస్య అని మంత్రి చెప్పుకొచ్చారు. అందుకే ఈ అంశంపై రాజకీయ ఆరోపణలు కాకుండా.. వాస్తవ గణాంకాలు, శాస్త్రీయ ఆధారాలతో చర్చ జరగాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. గత ఏడాది ఇదే సమయానికి కృష్ణా బేసిన్‌లోని మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల లైవ్ స్టోరేజ్ సుమారు 333 టీఎంసీలు ఉందని.. ఈ ఏడాది అదే సమయానికి లైవ్ స్టోరేజ్ సుమారు 160 టీఎంసీలకు పడిపోయిందన్నారు. అంటే గత ఏడాదితో పోలిస్తే భారీగా నీటి నిల్వ తగ్గిందని తెలిపారు. ఈ పరిస్థితి రైతుల సాగునీటితో పాటు తాగునీటి భద్రతపైనా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో తాగునీరు, సాగునీరు, విద్యుత్ అవసరాలను సమన్వయం చేయాల్సిన పరిస్థితి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

### ప్రమాదకర స్థితిలో

## ఒరిగిన భవనం

- భయాందోళనలో స్థానికులు



**హైదరాబాద్ :**హైదరాబాద్ గచ్చిబౌలి గోపన్‌పల్లిలోని ఓ నాలుగంతస్తుల భవనం ఒకవైపునకు ప్రమాదకరంగా ఒరిగింది. 40 నుంచి 50 గజాల స్థలంలో ఈ నాలుగంతస్తుల భవనాన్ని నిర్మించారు. భవనం ఏ క్షణంలో కూలుతుందోనన్న భయాందోళనలో స్థానికులు ఉన్నారు. పక్కకు ఒరిగిన భవనాన్ని అధికారులు పరిశీలించారు. ఈ భవనం కూల్చివేతకు మున్సిపల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

### పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే

# తప్పుడు కేసులు పెట్టారు



**హైదరాబాద్ :**ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. కేటీఆర్‌తో పాటు మరో ముగ్గురు నిందితులు కూడా నేటి విచారణకు వచ్చారు.కేసీఆర్‌ను ఎలా ఇబ్బంది పెట్టాలా అని ప్రభుత్వం చూస్తుందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టినా ఏం చేయలేరని అన్నారు. బీఆర్ఎస్‌లోని నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలనేదే కాంగ్రెస్ లక్ష్యంగా కనబడుతోందని మండిపడ్డారు. మేనిఫెస్టోను అమలు చేయడంపై కాకుండా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేశారని ఆక్షేపించారు. ఫార్ములా ఈ రేస్? కేసులో నాంపల్లి ఏసీబీ కోర్టు విచారణ అనంతరం కేటీఆర్? మాట్లాడారు.మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇవ్వకేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్? చెబుతున్నారని, ముఖ్యమంత్రి తమ ఆస్తులు తీసుకొని ఒక రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని అన్నారు. ఆయనకు ఇదే తమ ఆఫర్ అని పేర్కొన్నారు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతామని, రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని అన్నారు. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ డబ్బులతో రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, పంటలకు బోనస్ హామీలు అమలు చేయొచ్చన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆడబిడ్డలకు తులం బంగారం కూడా ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే తమపై కేసులు పెట్టారన్న ఆయన, తమను ఎంత ఇబ్బంది పెట్టినా తట్టుకుంటామన్నారు.హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో కేసీఆర్ ఎప్పుడో భూమి కొన్నారని కేటీఆర్ తెలిపారు. అప్పట్లో ఎకరా రూ.5 లక్షలు ఉన్నప్పుడే కేసీఆర్ భూమి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ వెయ్యి ఎకరాలు దోచుకున్నారని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. వెయ్యి ఎకరాలు అని చెప్పి ఇటీవల అసెంబ్లీలో కేసీఆర్‌కు 67 ఎకరాలే ఉన్నాయని రేవంత్‌రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. 'రేవంత్‌రెడ్డి ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో - ఏం చేయలేవ'ని హెచ్చరించారు.ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్ నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టులో విచారణకు ఏ1 కేటీఆర్‌తో పాటు ఏ2 అరవింద్ కుమార్ (ఐఏఎస్), ఏ3 బి.ఎల్.ఎన్.రెడ్డి కూడా హాజరయ్యారు. విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణ అక్టోబర్ 30కి వాయిదా వేశారు. అనుమతులు, ఆర్థిక విధివిధానాలు పాటించలేదని ఏసీబీ పేర్కొంది. ఏసీబీ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకొని నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఫార్ములా-ఈ రేసు కేసులో ఏ-1గా కేటీఆర్, ఏ-2గా ఐఏఎస్ అర్వింద్ కుమార్, ఏ-3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్.రెడ్డి, ఏ-4గా స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు ఉన్నారు. వ్యక్తిగత కారణాలతో గత విచారణకు కేటీఆర్ గైర్హాజరయ్యారు.

# దశాబ్దాల నిరీక్షణకు తెర

## 25 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్న సీఎం

**అమరావతి, సెప్టెంబర్ 18 :** దశాబ్దాలుగా ఇళ్ల హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాల కలను సాకారం చేస్తున్నామంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ( శనివారం) విశాఖపట్నంలో సీఎం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న 28,445 కుటుంబాలకు పూర్తి హక్కులను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.11 మండలాల పరిధిలో రూ.8,874 కోట్ల విలువైన 19,33,853 చదరపు గజాల స్థలాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. 25 వేల పేద కుటుంబాలకు తమ నివాసాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేస్తున్నామని ప్రకటించారు. ఆయా నివాసాలకు శాశ్వత హక్కులతో ప్రతి కుటుంబానికి ఆస్తి, భవిష్యత్తుకు భరోసా, ఆత్మగౌరవం ఉంటుందని వివరించారు. ప్రపంచస్థాయి నగరంగా మారుతున్న విశాఖపట్నంలో సామాన్య



కుటుంబాలను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### నా జీవితం తెరిచిన పుస్తకం.. దగ్గరుండి

# నా భూములన్నీ చూపిస్తా



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో భూ కబ్జాలకు పాల్పడ్డారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో అధికారులు తన భూములను తనిఖీ చేయనున్నారన్న అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, నేతలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నా భూములు చూసేందుకు కాంగ్రెస్ నేతలు వస్తున్నారట.. . డ్రోన్లు పెట్టి ఫొటోలు తీస్తారట.. ఇవన్నీ ఎందుకు.. నేనిక్కడే ఉన్నా.. నాకు చెబితే అన్ని ఏర్పాట్లూ నేనే చేయిస్తా కదా.. దగ్గరుండి నా భూములన్నీ చూపిస్తా.. దాని కోసం వందల మంది పోలీసులు, బుల్లెట్ ప్రూఫ్ బండ్లు ఎందుకు.. నా జీవితం తెరిచిన పుస్తకం.. ఎన్నికల అఫిడవిట్‌లో నా భూములు, ఆస్తుల వివరాలు స్పష్టంగా తెలియజేశా.. మీలా నేను ప్రజల సొమ్ము దోచుకోలేదు.. కబ్జాలు చేయలేదు.. ' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

### 22ఏ భూములపై

# సర్కార్ కీలక నిర్ణయం




**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి కార్యాచరణను రూపొందించనుంది.

# పట్టభద్రుల పోరుకు కసరత్తు!ఓటరు నమోదుకు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు కసరత్తు మొదలైంది. 2027 మార్చిలో పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 28 నుంచి నవంబర్ 6 వరకు ఫారం -18 దరఖాస్తులను అధికారులు స్వీకరించనున్నారు. అయితే పాత ఓటర్లు కూడా కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని ఈసీ స్పష్టం చేసింది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు ఓటర్ల నమోదుపై దృష్టి సారించాయి. గతంలో 5.3 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఈ సారి ఆ సంఖ్య 7 లక్షల నుంచి 8లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు కసరత్తు మొదలైంది. రాష్ట్రంలో 2027 మార్చిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీకానున్న విషయం తెలిసిందే. ఇందులో హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కూడా ఉంది. గడువులోగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది.ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రక్రియ ప్రారంభించేందుకు షెడ్యూల్ విడుదల చేసింది. దీని ప్రకారం ఓట్ల



నమోదు కోసం ఈనెల 28న నోటిఫికేషన్ విడుదల చేయనుంది. సెప్టెంబర్ 28 నుంచి నవంబర్ 6 వరకు ఫారం -18 దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. డిసెంబర్ 30వ తేదీన పట్టభద్రుల తుది జాబితా ప్రకటిస్తారు. ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన పాత ఓటర్లు కూడా ఈసారి కొత్తగా ఫార-18 దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల సంఘం నియమించిన అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇదిలా ఉంటే హైదరాబాద్-రంగారెడ్డి-మహబూ బ్‌నగర్ పట్టభద్రుల స్థానం ఎమ్మెల్సీ ఎన్నిక ప్రధాన రాజకీయ పార్టీలకు సవాల్‌గా మారింది. దీంతో ఎన్నికలకు మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే సన్నద్ధమయ్యాయి. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ప్రాంతంలో జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికను మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.ఈ స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకునేందుకు మూడు పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే అభ్యర్థుల వేట మొదలు పెట్టాయి. అంగబలం, అర్థబలం ఉన్న నేతల కోసం అన్వేషిస్తున్నాయి. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వాణీదేవి విజయం సాధించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్, బీజేపీ మధ్య హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. అయితే ఇపుడు అధికార కాంగ్రెస్ పార్టీ బలపడడంతో ఈ సారి త్రిముఖ పోటీ జరిగే అవకాశాలున్నాయి.త్వరలో ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలు ఉండడంతో ఆయా రాజకీయ పార్టీలు ఓటర్ల నమోదుపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టిపెడు తున్నాయి. ఇప్పటికే క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సాధ్యమైనంత ఎక్కువ మంది ఓటర్లను నమోదు చేయించేందుకు పార్టీలు పోటీపడుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కలుస్తున్నాయి. నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలు ఒక్కొక్కటీ కనీసం 3లక్షల మంది ఓటర్లు నమోదుకు కసరత్తు చేస్తున్నాయి.ఆశావహులకు అప్పగిస్తున్నాయి. దీంతో వీరంతా ఇప్పటికే రంగంలో దిగారు.



దీక్ష జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన “డి-స్టార్ట్ ” పేరుతో స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్లు రాజు మరియు ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష ఒక మంచి అవకాశమని వారు పేర్కొన్నారు.ఈ పరీక్షలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 10వ తరగతి నుంచే స్కాలర్‌షిప్ అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల చదువుకు కూడా ఆర్థిక సహాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఇతర సంస్థలు అందించని విధంగా ముందుగానే స్కాలర్‌షిప్ అవకాశాన్ని అందించడం ప్రత్యేకతగా నిలుస్తుందని పేర్కొన్నారు.అందువల్ల 10వ తరగతి చదువుతున్న విధ్యార్థిని విధ్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, విరివిగా పాల్గొని మంచి ఫలితాలు సాధించి స్కాలర్‌షిప్ పొందాలని కోరారు. విధ్యార్థిని విధ్యార్థుల భవిష్యత్ విద్యాభివృద్ధికి ఈ పరీక్ష ఎంతో దోహదపడుతుందని వారు ఆకాంక్షించారు.



కడవెండిలో కుంకుమార్చన కార్యక్రమం జనగామ జిల్లా: దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో యూనిటీ ఇస్ పవర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన కుంకుమార్చన కార్యక్రమంతో ఉత్సవ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా యూనిటీ ఇస్ పవర్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే తప్పుడు కేసులు పెట్టారు

**హైదరాబాద్ :** కేసీఆర్‌ను ఎలా ఇబ్బంది పెట్టాలా అని ప్రభుత్వం చూస్తుందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టినా ఏం చేయలేరని అన్నారు. బీఆర్ఎస్‌లోని నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలనేదే కాంగ్రెస్ లక్ష్యంగా కనబడుతోందని మండిపడ్డారు. మేనిఫెస్టోను అమలు చేయడంపై కాకుండా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేశారని ఆక్షేపించారు. ఫార్ములా ఈ రేస్? కేసులో నాంపల్లి ఏసీబీ కోర్టు విచారణ అనం తరం కేటీఆర్ మాట్లాడారు.మా ఆస్తులు తీసుకొ ని రూ.వెయ్యి కోట్లు ఇవ్వుకేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్? చెబుతున్నారని, ముఖ్యమంత్రి తమ ఆస్తులు తీసుకొని ఒక రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని అన్నారు. ఆయనకు ఇదే తమ ఆఫర్ అని పేర్కొన్నారు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతామని, రూ.వెయ్యి కోట్లు ఇస్తే



చాలని అన్నారు. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ డబ్బులతో రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, పంటలకు బోనస్ హామీలు అమలు చేయొచ్చన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆడబిడ్డలకు తులం బంగారం కూడా ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే తమపై కేసులు పెట్టారన్న ఆయన, తమను ఎంత ఇబ్బంది పెట్టినా తట్టుకుంటామన్నారు. ఎకరా రూ.5 లక్షలు ఉన్నప్పుడే కేసీఆర్ కొన్నారుహైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో కేసీఆర్ ఎప్పుడో భూమి కొన్నారని కేటీఆర్ తెలిపారు. అప్పట్లో ఎకరా రూ.5 లక్షలు ఉన్నప్పుడే కేసీఆర్ భూమి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ వెయ్యి ఎకరాలు దోచుకున్నారని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. వెయ్యి ఎకరాలు అని చెప్పి ఇటీవల అసెంబ్లీలో కేసీఆర్‌కు 67 ఎకరాలే ఉన్నాయని రేవంత్‌రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. 'రేవంత్‌రెడ్డి ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో - ఏం చేయలేవ'ని హెచ్చరించారు.అక్టోబర్ 30కి తదుపరి విచారణ వాయిదాఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్ నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టులో విచారణకు ఏ1 కేటీఆర్‌తో పాటు ఏ2 అరవింద్ కుమార్ (ఐఏఎస్), ఏ3 బి.ఎల్.ఎన్.రెడ్డి కూడా హాజరయ్యారు. విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణ అక్టోబర్ 30కి వాయిదా వేశారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణకు సంబంధించి హెచ్ఎండీఏ నుంచి సుమారు రూ.55 కోట్లను విదేశీ సంస్థలకు బదిలీ చేయడంపై ఏసీబీ అభియోగపత్రం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ-రేస్ నిర్వాహణలో అవసరమైన అనుమతులు, ఆర్థిక విధివిధానాలు పాటించలేదని ఏసీబీ పేర్కొంది. ఏసీబీ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకొని నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఫార్ములా-ఈ రేసు కేసులో ఏ-1గా కేటీఆర్, ఏ-2గా ఐఏఎస్ అర్వింద్ కుమార్, ఏ-3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్.రెడ్డి, ఏ-4గా స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు ఉన్నారు. వ్యక్తిగత కారణాలతో గత విచారణకు కేటీఆర్ గైర్హాజరయ్యారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్ : ఈ సీజన్‌లో వర్షం కురిసింది 54 రోజులే - 333 మండలాల్లో తీవ్ర లోటు

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కరవై దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. నదులకు సరైన ప్రవాహాలు లేక జలాశయాలు అడుగంటాయి. చెరువులు వెలవెలబోతున్నాయి. పంట సాగులో జాప్యంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. సెప్టెంబరు 17వ తేదీ నాటికి పడాల్సిన సాధారణ వర్షపాతం 670 మి.మీ కాగా, 536.80 మి.మీ నమోదైంది. అలాగే వానకు వానకు మధ్య తీవ్రమైన అంతరం ఏర్పడటం కూడా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది. శుక్రవారం శాసనసభలో 'ఎల్?నినో ప్రభావం - ప్రత్యామ్నాయ ఏర్పాట్లు' పేరుతో స్వల్పకాలిక చర్చ చేపట్టారు.109 రోజలకు వర్షం కురిసింది 54 రోజులేరాష్ట్రంలోని 18 జిల్లాల పరిధిలోని 333 మండలాల్లో తీవ్రమైన లోటు కొన సాగుతోంది. వీటిలో 13 జిల్లాల్లో అత్యంత దుర్భిక్షమైన పరిస్థితి నెలకొంది.జూన్? నుంచి సెప్టెంబరు 17 వరకు 54 వర్షం కురిసిన రోజులు నమోదయ్యాయి. 18 జిల్లాల పరిధిలో 50 రోజులలోపే వర్షం కురిసింది. జోగులాంబ గద్వాలలో అతి తక్కువగా 18 రోజులే వర్షాలుపడ్డాయి.జూన్ నుంచి ఆగస్టు వరకు రాష్ట్రంలో 219 మండలాల్లో వానకు వానకు మధ్య అంతరాలు నమోదయ్యాయి. వర్షాల లోటు, వాన అంతరాలతో రాష్ట్రంలో వరి సాగు ఆలస్యమైంది. వాన అంతరాలు దిగుబడిపై ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




రాష్ట్రంలో పెద్ద చెరువులు 21,500 ఉన్నాయి. వీటిలో ఇప్పటివరకు పూర్తిగా నిండినవి 680 మాత్రమే. చుక్క నీరు కూడా చేరనివి 6,823 ఉన్నాయి.నష్టం జరగక ముందే ప్రమాదాన్ని గుర్తించడం, రైతుకు ముందుగానే వాతావరణ సమాచారం ఇవ్వడం, ప్రత్యామ్నాయ పంటలను సూచించడం, జల సంరక్షణ, ఉపాధిని కల్పించడం, సాధ్యమైనంత వరకు విద్యుత్?ను సమీకరించడం వంటి చర్యలను సర్కార్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి.462 మండలాల్లో లోటు వర్షపాతంఎల్?నినో ప్రభావంతో నేల తడారిపోవడంతో నాటిన విత్తనాలు నేలలోనే మాడిపోతున్నాయి. మరిన్ని మొలకొచ్చినవి నేల వాలుతున్నాయి. రాష్ట్రంలో 78 మండలాల్లో ఇప్పటి వరకు చుక్క వాన పడలేదు. మొత్తం 462 మండలాల్లో లోటు వర్షపాతం కొనసాగుతోంది. రాష్ట్రంలో 133 మండలాల్లో సాధారణ స్థాయి నెలకొంది. జూన్? 1 నుంచి జులై 19 వరకు 254.3 మి.మీటర్ల సాధారణ వర్షపాతం కురవాల్సి ఉండగా, 170.7 మి.మీ మాత్రమే కురిసింది. ములుగు మినహా మిగిలిన జిల్లాల్లో 33 శాతం లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది వానాకాలంలో జులై 19 నాటికి 204.3 మి.మీ.లు కురిసింది. ఈసారి 13 శాతం లోటు నమోదైంది.ఆశించిన స్థాయిలో నిండలేదుజులై, ఆగస్టులో కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో నదుల్లోకి ప్రవాహాలు వచ్చాయి. ఆ నీరు ప్రధానంగా ప్రాజెక్టులు, జలాశయాలకే పరిమితమైనట్లు చెరువుల నిల్వలు సూచిస్తున్నాయి. చిన్ననీటి వనరులకు తగినంతగా వరద నీరు చేరకపోవడంతో తెలంగాణలోని వేలాది చెరువులు ఆశించిన స్థాయిలో నిండలేదు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటితో పాటు భూగర్భ జలాలు పెంపునకు చెరువులు కీలక ఆధారం. వాటిలో తక్కువ నిల్వలు ఉండటం వ్యవసాయం రంగంపై గణనీయ ప్రభావం చూపుతున్నాయి. మిగిలిన వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువుల్లోకి నీరు చేరితేనే వేసిన పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపిస్తోంది.ఇ ప్రధాన జలాశయాల్లోకి నీరు చేరింది. ఆ ప్రభావం చెరువులపై మాత్రం పెద్దగా కనిపించలేదు.

# జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత.. మహిళా కార్మికుల అరెస్ట్




**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** నగరంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణను రాంకీ సంస్థకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని స్వచ్ఛ ఆటో కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించారు. అందుకు నిరసనగా శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రధాన కార్యాలయం ముట్టడి కోసం వారంతా తరలి వచ్చి.. ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించేందుకు ఆటో కార్మికులు ప్రయత్నించారు. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డు కున్నారు. దీంతో స్వచ్ఛ ఆటో కార్మికులు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దాంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా.. సబ్‌స్టేషన్ ముట్టడి

**మహబూబ్ నగర్ :** అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ఆందోళనకు దిగారు. వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. . చేశారు. ఈ ఆందోళనలో రైతులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ధర్మానాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

# విజయవంతమైన 'వన్‌వే' విధానం.. కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు!

'వన్ వే' తో చిక్కుల్లేకుండా సాగుతున్న ట్రాఫిక్ ఈ విధానం విజయవంతం కావడంతో మారిన ప్రభుత్వ ఆలోచన
పంజాగుట్ట నుంచి చెక్‌పోస్ట్ వరకు 6 వరుసల ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదన
కొత్త ప్లాన్‌తో ప్రభుత్వానికి రూ.1000 కోట్లకు పైగా ఆదా భూసేకరణ, నిర్మాణ వ్యయం తగ్గించడమే లక్ష్యం కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రతిపాదించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళిక మారింది. ఇటీవల ప్రవేశపెట్టిన 'వన్‌వే' విధానం ట్రాఫిక్ సమస్యను చాలావరకు పరిష్కరించడంతో, రూ.1090 కోట్ల విలువైన బహుళ ప్రాజెక్టులను రద్దు చేయాలని అధికారులు భావిస్తున్నారు. వాటి స్థానంలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు.గతంలో



కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ఏడు జంక్షన్ల వద్ద సిగ్నళ్ల కారణంగా వాహనదారులు నిమిషాల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. అయితే, నిర్మాణ పనుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వన్‌వే విధానం ఊహించని ఫలితాలనిచ్చింది. ప్రస్తుతం వాహనాలు ఎక్కడా ఆగకుండా సాఫీగా ప్రయాణిస్తున్నాయి. దీంతో, వేల కోట్లు ఖర్చు చేసి బహుళ ప్రాజెక్టులు చేపట్టడం అనవసరమని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు.కొత్త ప్రణాళిక ప్రకారం, పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవునా ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీనివల్ల ఐటీ కారిడార్ నుంచి పంజాగుట్ట, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు సిగ్నల్ చిక్కులు లేకుండా నేరుగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త ప్రతిపాదనతో ప్రభుత్వానికి భూసేకరణ, నిర్మాణ వ్యయం రూపంలో రూ.1000 కోట్లకు పైగా ఆదా కానుంది. పాత ప్లాన్ ప్రకారం 237 ఆస్తులను సేకరించాల్సి ఉండగా, కొత్త కారిడార్‌తో ఆ భారం గణనీయంగా తగ్గనుంది.ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఇప్పటికే పనులు మొదలుపెట్టిన చోట్ల వాటిని నిలిపివేసి, రోడ్లను పునరుద్ధరించనున్నారు. ఈ నూతన ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనపై ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభించాల్సి ఉంది.

# రైలుపైకి ఎక్కి హైటెన్షన్ వైర్‌ను పట్టుకునేందుకు యత్నం.. రేణిగుంటలో ఉత్కంఠ



**తిరుపతి, సెప్టెంబర్ 18:** తిరుపతిలోని రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి హల్ చల్ చేశాడు. రైలు పైకి ఎక్కి హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను పట్టుకునేందుకు యత్నించడం తీవ్ర కలకలం రేపింది. సదరు వ్యక్తి తిరువనంతపురం – న్యూఢిల్లీ కేరళ ఎక్స్‌ప్రెస్‌లో నుంచి దిగి.. ప్లాట్‌ఫాంపై కేకలు వేస్తూ రైలు పైకి ఎక్కాడు. అక్కడ హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించగా. ప్రమాదాన్ని గమనించిన వెంటనే రైల్వే అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఆపై ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ, ఫైర్ సిబ్బంది గంటపాటు శ్రమించి అతడిని సురక్షితంగా కిందకు దించడంతో పెను ప్రమాదం తప్పింది.అయితే విద్యుత్ సరఫరా నిలిపివేతతో కొద్దిసేపు రైళ్ల రవాణా నిలిచిపోయింది. 'నన్ను అరెస్ట్ చేస్తే 48 గంటల్లో కోర్టులో హాజరుపరచాలి', 'త్రీ స్టార్ ఆఫీసర్ మాత్రమే రావాలి' అంటూ నిందితుడు హల్‌చల్ చేశాడు. వ్యక్తికి మతిస్థిమితం లేదా లేక మద్యం మత్తులో ఉన్నాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనతో రేణిగుంట రైల్వే స్టేషన్‌లో కొద్దిసేపు ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

# మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ.. నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్':

**విజయవాడ, సెప్టెంబర్ 18:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 వసంతాల ప్రజా సేవను పూర్తి చేసుకున్నారని బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, వివిధ సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని చెప్పారు. సమాజ సేవలో నిమగ్నమై పనిచేస్తున్న టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, శానిటరీ వర్కర్లు తదితరులను సన్మానించి వారి సేవలకు గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు. యువతలోని సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు



'ఇన్నోవేషన్ ఛాలెంజ్' నిర్వహించి, కొత్త ఆవిష్కరణలు చేస్తున్న యువతకు ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో చిత్రలేఖనం, ఎలక్యూషన్ వంటి పోటీలు నిర్వహించేలా కార్యక్రమాలను రూపొందించామని మాధవ్ తెలిపారు. మొత్తం13 రకాల కార్యక్రమాలను నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 17న ఢిల్లీలో దేశవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా భారీ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. (గురువారం) దేశవ్యాప్తంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించారని తెలిపారు.మోదీ ప్రజా సేవకు గుర్తింపుగా, ఆయనకు భగవంతుడి ఆశీస్సులు లభించి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలు ఇళ్ల ముందు దీపాలు వెలిగించారని మాధవ్ అన్నారు. 'సేవా సంకల్ప్ అభియాన్ పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాదని.. ప్రజలందరికీ సంబంధించిన కార్యక్రమం' అని స్పష్టం చేశారు. మోదీ కుటుంబ సభ్యులు, ప్రజలు, యువత, సేవా సంస్థలు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పీవీఎన్ మాధవ్ కోరారు.

# ఆర్టీసీలో వాహన వెతలు! కొత్త బస్సులు కొనాలని కోరుతున్న ఉద్యోగ సంఘాలు

**అమరావతి:** ప్రయాణికులను నిత్యం గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీని వాహనాల కొరత వేధిస్తోంది. ఒకవైపు రద్దీకి తగినన్ని బస్సుల్లేవని, ఉన్నవి కూడా పాతబడి.. లోడ్ లాగలేకపోతున్నాయని, కొత్తగా 4 వేల బస్సులు కొనుగోలు చేయాలని ఏపీఎస్‌ఆర్టీసీలో ఉద్యోగ సంఘాలు కోరుతుంటే... మరోవైపు ఎండీ, జేఎండీ వంటి ఉన్నతాధికారులు తమకు కార్లు కావాలని అడుగుతున్నారు. తాము అద్దె కార్లలో తిరుగుతున్నామని వాపోతున్నారు. జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (జేఎండీ) తనకు కారు లేదంటూ నెల రోజుల నుంచి చెబుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. మరోవైపు... 'మా పనోళ్లకు ఏసీ లేని కారు ఇచ్చారు.. దాన్ని మార్చేయండి..' అంటున్న ఇన్‌చార్జ్ ఎండీకి ఏం చెప్పాలో తెలియక అధికారులు సతమతమవుతున్నారు. ఆర్టీసీలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన కార్ల కొరతకు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడమే కారణమని తెలుస్తోంది..!ఆర్టీసీలో 45 వేల మంది సిబ్బందితో పాటు 400 మంది వరకూ అధికారులు పనిచేస్తున్నారు. డిపో మేనేజర్లు, రీజినల్ మేనేజర్లు, హెచ్‌వోడీలు, ఈడీలు, జేఎండీల నుంచి సంస్థ ఎండీ వరకూ కార్లు సమకూర్చాల్సిన బాధ్యత ఆర్టీసీదే. అదే సమయంలో బోర్డు డైరెక్టర్లు, చైర్మన్, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, రవాణా శాఖ మంత్రికి కూడా వాహనాలు సమకూర్చాలి. ఆర్టీసీ ఎండీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి కోన శశిధర్‌కు ఇటీవల కారు సమకూర్చిన అధికారులు, రెండు నెలల క్రితమే జేఎండీగా వచ్చిన ఐఎఫ్ఎస్ అధికారికి మాత్రం కారు ఇవ్వలేదు. ఆర్టీసీ హౌస్‌లో ప్రత్యేకంగా చాంబర్ సిద్ధం చేయించి అందులో ఆయన్ను కూర్చోబెట్టారు. తిరగాలంటే తనకు కారు అవసరమని, కొత్త కారు కొనాలని జేఎండీ అడుగుతుంటే.. 'ప్రభుత్వ అనుమతి కావాలి' అని అధికారులు దాట వేస్తున్నారు. ఆగస్టు వరకూ ఎండీగా పనిచేసి రిటైరైన ఐపీఎస్ అధికారి బాలసుబ్రమణ్యం నుంచి కారు వెనక్కి తీసుకున్న అధికారులు దాన్ని ఇన్‌చార్జ్ ఎండీ కోన శశిధర్‌కు కేటాయించారు. అయితే ఏడాదిన్నర క్రితం పదవీ విరమణ చేసి...ఈ ఏడాది జనవరిలో పూర్తిగా ఆర్టీసీని వదిలి వెళ్లిన ద్వారకా తిరుమల రావు నుంచి మాత్రం కార్లు




వెనక్కి తీసుకోలేదు. ఆయన హైదరాబాద్‌లో ఉంటూ ఆర్టీసీకి చెందిన రెండు (ఇన్నోవా, బొలేరో) కార్లు వాడుకొంటున్నా అధికారులు వాటిని వెనక్కి తీసుకోకపోవడం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా 'మా పనోళ్లకు ఇచ్చిన కారులో ఏసీ పని చేయట్లేదట.. దాన్ని మార్చేయండి' అంటూ ఇన్‌చార్జ్ ఎండీ కోన శశిధర్ ఇచ్చిన ఆదేశాలు అమలు చేయలేకపోతున్నారు. రవాణా శాఖ మంత్రి వద్ద ఉన్న రెండు ఖరీదైన (ఫార్చునర్, ఎంజీ హెక్టార్) కార్లలో ఒకటి వెనక్కి తీసుకుని జేఎండీకి ఇస్తే బాగుంటుందన్న చర్చ అధికారుల్లో జరుగుతోంది. కానీ, మంత్రి కార్యాలయాన్ని అడిగే సాహసం చేయలేకపోతున్నారు. ఇంతకంటే మరో మార్గం లేదని చెబుతున్నారు. ఆర్టీసీలో ఈడీ హోదాలో పనిచేసి పదవీ విరమణ చేశాక మంత్రి పేషీలో చేరిన కోటేశ్వరరావుకు ఆర్టీసీ కేటాయించిన ఇన్నోవా కారు (7999) వయసు 15 ఏళ్లు దాటింది. మంత్రి వ్యక్తిగత సహాయకుడు చైతన్యకు కేటాయించిన కారు (0123) పరిస్థితి కూడా అలాగే ఉంది. రవాణాశాఖ నిబంధనల మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలు వాడకూడదు. కార్ల కొరతతో రవాణా మంత్రి పేషీలో కీలకంగా వ్యవహరించే వాళ్లే ఇలా కాలం చెల్లిన వాహనాలు వాడుతుండటం చర్చనీయాంశమైంది. మరోవైపు ఎటువంటి ప్రభుత్వ ఆదేశాలు లేకుండా మంత్రి పేషీలో చేరిన ఒక వ్యక్తి తనకు కూడా కారు కావాలని తీసుకున్నా దాన్ని తిరిగి తీసుకునే ధైర్యం ఆర్టీసీ అధికారులు చేయలేక పోతున్నారు.

# బర్డ్ డైరెక్టర్ నియామకంపై హైకోర్టులో పిల్




**అమరావతి** :బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిసెర్చ్ అండ్ రీహాబిలిటేషన్ ఫర్ డిజేబుల్డ్(బర్డ్) ఆసుపత్రి డైరెక్టర్‌గా డాక్టర్ జి.జగదీశ్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, టీటీడీ ఈవో, చైర్మన్, బర్డ్ ట్రస్ట్ బోర్డు చైర్మన్, వ్యక్తిగత హోదాలో డాక్టర్ జగదీశ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసాగిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానములు పరిధిలోని బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్‌గా 72 ఏళ్ల డాక్టర్ జి.జగదీశ్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ చిత్తూరు జిల్లాకు చెందిన చెన్నూరు పెంచలయ్య హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం గురువారం విచారణకు రాగా పిటిషనర్ తరఫున న్యాయవాది దుగ్గిరాల సుభాష్ వాదనలు వినిపించారు. టీటీడీ సర్వీస్ నిబంధనల ప్రకారం డైరెక్టర్ పోస్టును డిప్యుటేషన్ లేదా పదోన్నతి ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుందన్నారు. పదవీ విరమణ చేసినవారిని డైరెక్టర్‌గా నియమించేందుకు సర్వీస్ రూల్స్ అనుమతించవన్నారు. టీటీడీ మార్గదర్శకాల ప్రకారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులను నియమించాలంటే స్క్రీనింగ్ కమిటీ పరిశీలన, టీటీడీ బోర్డు ఆమోదం తప్పనిసరి అన్నారు. డాక్టర్ జగదీశ్ నియామకం విషయంలో ఈ ప్రక్రియను అనుసరించలేదని, ముఖ్యమంత్రి కార్యాలయం సిఫార్సుతో నియామకం జరిగిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. తీసుకున్న ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# నంది నాటకోత్సవాలకు రెండ్రోజుల్లో నోటిఫికేషన్



**అమరావతి:** నంది నాటకోత్సవాలకు సంబంధించి మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వచ్చే ఏడాదిలో నంది అవార్డులు అందజేస్తామని చెప్పారు. నంది అవార్డులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని వెల్లడించారు. కందుకూరి వీరేశలింగం జయంతి రోజున నాటక రంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు.నంది నాటకోత్సవాలు జరిగే సమయంలోనే అవార్డులు కూడా అందజేస్తామని మంత్రి తెలిపారు. ఏపీ, తెలంగాణ సంయుక్తంగా అవార్డులు ఇవ్వాలని భావించినప్పటికీ.. రెండు రాష్ట్రాల్లో అవార్డుల తేదీలు వేర్వేరుగా ఉండటంతో అది సాధ్యం కావడం లేదని మంత్రి వివరించారు. ఇతర రాష్ట్రాల్లోని తెలుగు నాటకాలకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. త్వరలోనే అవార్డుల కమిటీని ఏర్పాటు చేస్తామని కందుల దుర్గేష్ వెల్లడించారు.

# ఆదర్శంగా ఏడు జిల్లాల 'ఉత్తమ విధానాలు' – కలెక్టర్ల సదస్సులో భేష్ అనిపించిన ప్రాజెక్టులు

**అమరావతి:** మారుమూల గిరిజన గ్రామాలకు డ్రోన్లతో క్షణాల్లో వైద్య సేవలు, చెత్త నుంచి సంపద సృష్టి, వానల్లేకున్నా ప్రకృతి సేద్యంతో పచ్చని పంటలు, బడి పిల్లల్లో క్రీడాకారుల గుర్తింపు ఇలా వినూత్న ఆలోచనలతో ఆయా జిల్లాల కలెక్టర్లు పాలనలో మార్పులు తీసుకొస్తున్నారు. తమ జిల్లాల్లో విజయవంతంగా అమలు చేస్తున్న ఇలాంటి ఏడు అద్భుతమైన 'బెస్ట్ ప్రాక్టీసెస్' (ఉత్తమ విధానాలను) కలెక్టర్ల సదస్సులో వారు వివరించారు. ఆయా ప్రాజెక్టుల రూపకల్పన, అమలు తీరు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను కలెక్టర్లు సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. ఆ విశేషాలు ఇలా ఉన్నాయి.గిరిజనులకు వరం ప్రాజెక్ట్ డ్రోన్ : అల్లూరి సీతారామరాజు జిల్లాలో డ్రోన్ ఆధారిత వైద్య సేవలు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయి. పీహెచ్‌సీలకు వచ్చే గిరిజనుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పాడేరు ఆసుపత్రికి పంపుతున్నారు. పరీక్షల అనంతరం రిపోర్టులను వైద్యులకు వాట్సాప్‌లో పంపి, అవసరమైన మందులను తిరిగి డ్రోన్ ద్వారానే పీహెచ్‌సీకి చేరుస్తున్నారు. ఈ ప్రాజెక్టును



కలెక్టర్ నిశాంతి వివరించారు. రోగులు రిపోర్టుల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరిగే బాధ తప్పింది. ఆరు నెలల్లో 1,800 డ్రోన్ల ద్వారా 9,500 రక్త నమూనాలు, 83 వేల మందులు చేరవేశారు. దీనివల్ల 20 వేల మందికి మేలు జరగడమే కాకుండా, 30 మంది యువతకు ఉపాధి లభించింది.ఆణిముత్యాల వేట : పాఠశాల విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు అనంతపురం జిల్లా అడుగులేసింది. ఈ విధానాన్ని కలెక్టర్ ఒ.ఆనంద్ సదస్సులో పంచుకున్నారు. బడి స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడలు నిర్వహించి ప్రతిభావంతులను గుర్తించారు. 8 రకాల క్రీడల్లో 25,048 మంది విద్యార్థులు పాల్గొనగా, వీరిలో 45 శాతం బాలికలు ఉండటం విశేషం. పీ-4 విధానంలో క్రీడా ఉపకరణాలు అందించారు. కేవలం రూ. 20 లక్షల ఖర్చుతోనే ఈ క్రీడా సంబరాలు విజయవంతంగా నిర్వహించారు.ఆటిజం పిల్లల కోసం 'స్వర్ణ భవిత' : బాపట్ల జిల్లాలో ఆటిజం సమస్యతో బాధపడే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఓ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్కూల్ పనితీరును కలెక్టర్ వినోద్ కుమార్ వివరించారు. ఈ పాఠశాలలో విద్య, వైద్యం, థెరపీ, సంక్షేమం అందిస్తున్నారు. 'వన్ చైల్డ్ – వన్ ట్రీట్‌మెంట్ – వన్ గవర్నమెంట్ ఎకోసిస్టమ్' విధానంతో ఆటిజం ఉన్న విద్యార్థులను వేగంగా సాధారణ స్థాయికి తీసుకొస్తున్నారు.వర్షాభావానికి చెక్ : లోటు నష్టపోకుండా ఉండేందుకు అద్భుత విధానం అమలవుతోంది. రుతుపవనాలకు ముందే పొడి నేలలో విత్తనాలు విత్తుతున్నారు. కలెక్టర్ సిరి దీనిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. 'సీడ్ పెల్లటైజేషన్' విధానం ద్వారా పప్పుదినుసులు సహా 9 రకాల పంటలు సాగు చేస్తున్నారు. వానలు లేకున్నా, ఎప్పుడు వర్షం పడినా విత్తనాలు మొలకెత్తుతాయి. 1.94 లక్షల ఎకరాల్లో ఈ ఇక్కడ ఉష్ణోగ్రతలు కూడా 10–20 డిగ్రీల మేర తక్కువగా నమోదు కావడం విశేషం.

# తిరుమలలో బ్రహ్మోత్సవ శోభ – గోవుల గోపన్న అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

**తిరుమల:**తిరుమలలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవాలు నయనానందకరంగా సాగుతున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. (శుక్రవారం) ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై గోవుల గోపన్న అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమాడ వీధుల్లో అంగరంగ వైభవంగా సాగిన వాహనసేవలో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.క్షీరసాగర మథనంలో ఉద్భవించిన దివ్య సంపదల్లో కల్పవృక్షం ఒకటి. కోరిన ఫలాలను ప్రసాదించే కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించిన శ్రీనివాసుడు భక్తులకు సర్వాభీష్టాలను ప్రసాదించే దివ్యరూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు: శ్రీవారి



బ్రహ్మోత్సవాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ కళారూపాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ ప్రదర్శనలు వాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి. ఈ సందర్భంగా నాలుగు ఉత్తమ కళాబృందాలను టీటీడీ సన్మానించింది.8 రాష్ట్రాలకు చెందిన 21 కళాబృందాల్లో 551 మంది కళాకారులు తమ అద్భుతమైన ప్రదర్శనలతో తిరుమాడ వీధుల్లో కళావైభవం సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ కూచిపూడి, చెక్కభజన, డప్పు నృత్యం, జాలరి నృత్యం, కోలాటం, తెలంగాణ బతుకమ్మ, రాజస్థాన్ ఘూమర్, కర్ణాటక డొల్లు కుణిత, సుగ్గి కుణిత, మహారాష్ట్ర డ్రమ్ విన్యాసాలు, ఉత్తరాఖండ్ సంప్రదాయ కళారూపాలు, రాస్-గర్బా వంటి తదితర కళారూపాలు భక్తులను అలరించాయి.సామాన్య భక్తులకు అభిషేక దర్శనం: బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని టీటీడీ కల్పించింది. శుక్రవారం అభిషేక సేవ సమయంలో సర్వదర్శనం భక్తులకు దర్శనానికి అనుమతించింది. ఈ క్రమంలో 9 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. సుమారు 4,000 మంది భక్తులకు శ్రీవారి అభిషేక సేవ దర్శనం కలిగింది.మరోవైపు తిరుమలలో జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడ సేవ కోసం చెన్నైకు చెందిన హిందూ ధర్మార్థ సమితి తరఫున 9 గొడుగులు శుక్రవారం తిరుమలకు చేరాయి. ఈ గొడుగులను సదరు సమితి ట్రస్ట్ ఆర్ఆర్.గోపాల్ జీ, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. వరుసగా 22వ సారి శ్రీవారికి గొడుగులను సమర్పించడం విశేషం.

# చంద్రబాబు, వైఎస్ జగన్‌పై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**అనంతపురం :** మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబువిపక్షంలో ఉన్న మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ పై పలు ఆరోపణలు చేశారు. అనంతపురంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇద్దరూ రాయలసీమ ప్రాంత వాసులే అయినప్పటికీ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించలేదని ఆరోపించారు.రెండు పార్టీలే ఏపీలో అధికారంలో ఉంటున్నాయని వాటికి ప్రత్యామ్నాయంగా దసరా రోజున తాను పార్టీని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఒరిజినల్ రెడ్ల ఆత్మగౌరవ పౌరుషాన్ని కాపాడుతానని ప్రకటించారు. అన్ని కులాలు, మతాలను గౌరవించే పార్టీ ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ నుంచి రెడ్లు మాత్రమే కాదని, చాలా మంది దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు.

# 'ఓటు చోరీ, అధికారం చోరీ, ఇప్పుడు పార్టీ చోరీ'- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

**న్యూఢిల్లీ:** బంగాల్ ఉపఎన్నికల్లో మమతా బెనర్జీ నేతృత్వ ంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)ని పార్టీ పేరు, గుర్తులను ఉపయోగించవచ్చని ఎన్నికల సంఘం (ఈసీ) ఆదేశించడంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రజా తీర్పును కాపాడడమే ఎన్నికల సంఘం ప్రధాన విధి అని, కానీ దానికి బదులుగా అది ప్రజల తీర్పును తారుమారు చేసే శక్తులకు సహకరి స్తోందని శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు.' 'మొదట శివసేన, ఆ తర్వాత ఎన్?సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్?. ప్రతిసారీ ఇదే పద్ధతి. పార్టీలను చీల్చడానికి బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయి. ఆ తర్వాత వాటి ఎన్నికల గుర్తును లాగేసుకుంటాయి. ఒక పార్టీ మొత్తాన్నే దొంగిలించగలిగినప్పుడు, కోట్లాది మంది భారతీయుల ఓట్లను కూడా చోరీ చేయడంలో ఆశ్చర్యం లేదు. ఓటు చోరీ, గవర్నమెంట్ చోరీ, ఇప్పుడు పార్టీ చోరీ- ఇవి మన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నాలుగా మారాయి. అందుకే ఈ పోరాటం కేవలం మమతా బెనర్జీది మాత్రమే



కాదు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోరుకునే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ఓటరు పోరాటం" అని రాహుల్ గాంధీ ఎక్స్? వేదికగా పేర్కొన్నారు.మోదీకి పుట్టిన రోజు కానుక బంగాల్ ఉప ఎన్నికల వేళ ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్? (ఏఐటీసీ) వర్గాలు తమ పార్టీ గుర్తు వాడకూడదని ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే శుక్రవారం ఉదయంలోగా తమకు నచ్చిన పేర్లు, గుర్తులను సమర్పించాలని కోరింది. దీనిని కాంగ్రెస్ పార్టీ గురువారం తీవ్రంగా ఖండించింది. ఇది రాజ్యాంగ బాధ్యతల నుంచి ఎన్నికల సంఘం తప్పుకోవడమేనని విమర్శించింది. ఏఐటీసీ పేరు, గుర్తును నిలిపివేయడం అనేది ప్రధాని నరేంద్ర మోదీకి సీఈసీ జ్ఞానేశ్ కుమార్? 'అర్ధరాత్రి ఇచ్చిన పుట్టినరోజు కానుక' అని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది.ఎవరికీ నష్టం వాటిల్లకుండా ఉండేందుకే!గురువారం రాత్రి ఈసీ ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వీటిపై మమతా బెనర్జీ, అరూప్రాయ్? నేతృత్వంలోని రెండు వర్గాల నాయకుల వాదనలు విన్న తర్వాత 'ఎలక్షన్ సింబల్స్? (రిజర్వేషన్? అండ్ అలాట్?మెంట్) ఆర్డర్? 1968' నిబంధనల ప్రకారం, ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని ఈసీ పేర్కొంది. ప్రస్తుతం ఇరువర్గాలు తమదే అసలైన పార్టీ అని చెప్పుకుంటున్నాయి కాబట్టి, దీనిపై తాము ఓ సమగ్ర నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. అందుకే రెండు వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి, వారి హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడానికి, గత సంప్రదాయాలను అనుసరించి ఈ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినట్లు ఈసీ పేర్కొంది. "అరూప్? రాయ్? (పిటిషనర్?) నేతృత్వంలోని వర్గంగానీ, మమతా బెనర్జీ (ప్రతివాది) నేతృత్వంలోని వర్గం కానీ, ఆల్? ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అనే పార్టీ పేరును ఉపయోగించడానికి అనుమతి లేదు. అలాగే ఇంతకు ముందు ఆ పార్టీకి కేటాయించిన పూలు, గడ్డి గర్తును ఉపయోగించడానికి కూడా ఈ రెండు వర్గాలకు అనుమతి ఉండదు" అని కమిషన్ స్పష్టం చేసింది.తీవ్రంగా ఖండించిన మమత వర్గంఈసీ జారీ చేసిన ఈ "టీఎంసీకి ప్రజల శాపం తగిలింది. గత 15ఏళ్లుగా బంగాల్? ప్రజలపై వారు సాగించిన హింసకు, వేధింపులకు ఇదే సరైన సమాధానం. వారికి ఇలా జరగాల్సిందే" అని ఆ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి దేబ్?జిత్? సర్కార్ అన్నారు.బంగాల్ రాష్ట్రంలోని నందిగ్రామ్, రెజీనగర్ అసెంబ్లీ నియోజక వర్గాలకు అక్టోబర్ 6న ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈసీ తీసుకున్న తాజా నిర్ణయం మమత వర్గానికి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

## 28 ఏండ్ల నాటి కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై విచారణ పునఃప్రారంభం

**కశ్మీర్** లోయలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్నప్పుడు జరిగిన చారిత్రక నేరాలకు సంబంధించిన కేసులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని తిరిగి విచారణ చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై కూడా దృష్టిపెట్టింది స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ . ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను పరిశీలించి అనుమానితులను విచారిస్తూ ఆధారాలను సేకరిస్తుంది ఎస్ఐఏ. అంతేకాదు ఇతర ప్రముఖ హత్య కేసులపై కూడా తిరిగి విచారణ చేపడుతుంది ఎస్ఐఏ. ఈ కేసుల విచారణ నిమిత్తం ఎస్ఐఏ బృందం ఇటీవల పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సోదాలు చేపట్టింది.23 మంది పండిట్ల ఊచకోత1998, జనవరి 25న గందర్బల్ జిల్లాలోని వంధామా గ్రామంలో కశ్మీరీ పండిట్ కుటుంబాల ఇళ్లలోకి ఉగ్రవాదులు ఆయుధాలతో చొరబడ్డారు. తొమ్మిది మంది మహిళలు, నలుగు పిల్లలతో సహా మొత్తం 23 మందిని కాల్చి చంపారు. ఈ ఘటన రంజాన్ నెలలోని పవిత్ర రోజుల్లో ఒకటైన షబ్ ఎ ఖద్ర్ రాత్రి, గణతంత్ర దినోత్సవానికి ఒకరోజుముందు జరిగింది. ఈ కేసు సుమారు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉంది.అదేవిధంగా



ఉగ్రవాదులు 1989, సెప్టెంబర్‌లో అప్పటి జమ్మూ కశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు అయిన కశ్మీరీ పండిట్ టీకా లాల్ టప్లూను కాల్చిచంపారు. జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్) ఉగ్రవాది మక్బూల్ భట్‌కు మరణశిక్ష విధించిన జస్టిస్ నీలకంఠ గంజూను 1989, నవంబర్ 4న హత్య చేశారు. వీటితో పాటు1990లో జరిగిన నర్సు సరళా భట్, రచయిత సర్వానంద్ కౌల్ ప్రేమి, అతని కుమారుడు వీరేందర్ కౌల్‌ల హత్య కేసులపై కూడా ఎస్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులకు సంబంధించి బతికి ఉన్న అనుమానితులు, ఉగ్రవాదులకు సహాయం చేసినవారిని గుర్తించడంలో సహాయపడే ఆధారాలను సేకరిస్తుంది.

## 'నిఠారీ' హత్యల నిర్దోషి సురీందర్ కోలీ.. హరిద్వార్‌లో ఆత్మహత్య

**డెహ్రాడూన్:** ఒకప్పుడు 'నిఠారీ రాక్షసుడు'గా ముద్రపడి, సంచలనం సృష్టించిన 2006 నాటి హత్యల కేసులో నిర్దోషిగా విడుదలైన సురీందర్ కోలి (రాబతీఱఅనవతీ ఖశీశ్రీఱ) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఒక టీస్టాల్ లోపల ఉరికి వేలాడుతూ అనుమానాస్పద స్థితిలో అతడి మృతదేహం కనిపించింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడున్న ఆధార్ కార్డ్ ఆధారంగా మృతుడిని సురీందర్ కోలిగా గుర్తించారు. గత ఏడాది సుప్రీంకోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసిన తర్వాత, గత కొంతకాలంగా హరిద్వార్‌లో టీ అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. అతడి మృతిపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.కాగా, 2006 డిసెంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా సెక్టార్ 31లోని డీ 5 బంగ్లా పక్కన ఉన్న కాలువ వెనుక ప్లాస్టిక్ సంచులలో కుక్కిన 16 మానవ పుర్రెలు, ఎముకలు, దుస్తులను పోలీసులు కనుగొన్నారు. సమీపంలోని నిఠారీ గ్రామానికి చెందిన పేదలు, కూలీల కుటుంబాలకు చెందిన పిల్లలు అదృశ్యమవుతున్నట్లు స్థానికులు చాలా కాలంగా ఫిర్యాదులు చేశారు. అయితే వారి



ఆందోళనలను పోలీసులు తొలుత పట్టించుకోలేదని ఆరోపణలు వచ్చాయి.మరోవైపు పాయల్ అనే యువతి అదృశ్యంపై పోలీసులు దర్యాప్తు చేశారు. ఆమె మొబైల్ ఫోన్‌ను స్థానికుడైన రిక్షా వ్యక్తి వద్ద గుర్తించారు. డి-5లో నివసించే వ్యక్తి ఆ మొబైల్ ఫోన్ తనకు ఇచ్చినట్లు అతడు చెప్పాడు. ఆ ఇల్లు వ్యాపారవేత్త మొనిందర్ సింగ్ పాంధర్‌కు చెందగా, సురీందర్ కోలి అక్కడ పనివాడిగా ఉన్నాడు. పోలీసులు ఆ ఇంట్లో సోదాలు చేయగా 19 మంది పిల్లల హత్యలు, నరమాంస భక్షణకు సంబంధించిన ఆధారాలు లభించాయి.

# ఢిల్లీ పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు.. పోలీసుల ముమ్మర తనిఖీలు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో పాఠశాలలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. (శుక్రవారం) మయూర్ విహార్ ఫేజ్-1లోని బలరామ్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర భద్రతా బృందాలు పాఠశాల వద్దకు చేరుకున్నాయి. ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారుల ప్రకారం.. ఉదయం 8.40 గంటలకు పాఠశాలలో బాంబు ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే భద్రతా బృందాలు పాఠశాలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించాయి. పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదులు, కారిడార్లు, ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ వారంలోనే ఢిల్లీలోని పలు ప్రముఖ పాఠశాలలకూ బాంబు బెదిరింపు ఈ-మెయిళ్లు వచ్చినట్లు పోలీసు అధికారులు తెలిపారు. చాణక్యపురిలోని బ్రిటిష్ స్కూల్, ధౌలా కువాన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, లోధీ




ఎస్టేట్‌లోని సర్దార్ పటేల్ విద్యాలయం, ఎయిర్ ఫోర్స్ బాల్ భారతి స్కూల్, కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌కు బెదిరింపు ఈ-మెయిళ్లు వచ్చినట్లు వెల్లడించారు. ఈ ఈ-మెయిళ్లన్నీ పంజాబీ భాషలో ఉన్నట్లు అనుమానిస్తున్నామని చెప్పారు. పాఠశాలలతో పాటు పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, కోర్టు సముదాయాల వద్ద పేలుళ్లు జరుగుతాయని దుండగులు హెచ్చరించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 29 వరకు ఢిల్లీ మెట్రో, రైళ్లలో ప్రయాణించవద్దనీ ఈ-మెయిళ్లలో ఉన్నట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.అయితే, బెదిరింపులు వచ్చిన ప్రతి ప్రాంతానికీ భద్రతా బృందాలు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆయా పాఠశాలలు, కార్యాలయాల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. తనిఖీల్లో ఎలాంటి బాంబులు లభ్యం కాలేదని పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం బలరామ్ పబ్లిక్ స్కూల్‌లో తనిఖీలు కొనసాగుతున్నాయి. తనిఖీలు పూర్తయిన అనంతరం అధికారులు మరిన్ని కీలక వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

# టీఎంసీ పార్టీకి కొత్త పేరు, కొత్త గుర్తు ఎన్నికల కమిషన్‌కు సూచించిన మమతా బెనర్జీ

**పశ్చిమ బెంగాల్:** మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ పార్టీకి ఎన్నికల సంఘం షాకిచ్చిన సంగతి తెలిసిందే. ఆ పార్టీ పేరును, గుర్తును ఇటు మమత వర్గం, రెబల్స్.. ఎవరూ వాడకూడదని ఎన్నికల సంఘం గురువారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టీఎంసీ పా ర్టీలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు రెబల్స్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీఎంసీ పార్టీ పేరును, పార్టీ గుర్తు అయిన పూలు-గడ్డి గుర్తును తమకే ఇవ్వాలంటూ ఈసీని కోరారు.దీనిపై మమత ఆధ్వర్యంలోని టీఎంసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వచ్చే నెలలో పశ్చిమ బెంగాల్‌లో రెండు స్తానాలకు ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ పేరు, గుర్తు అంశం కీలకంగా మారింది. దీంతో దీనిపై ఎన్నికల సంఘం స్పందించింది. ఇప్పటికిప్పుడు పార్టీ పేరు (టీఎంసీ)ని, గుర్తును ఎవరికీ కేటాయించలేమని ఈసీ తెలిపింది.




అందుకే, తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఈ పార్టీ పేరును, గుర్తును రెండు వర్గాల్లో ఎవరూ ఉపయోగించకూడదని ఆదేశించింది. రాబోయే ఉప ఎన్నికల కోసం కొత్త పేరు, గుర్తు కేటాయిస్తామని ఇరు వర్గాలకు తెలిపింది.శుక్రవారం ఉదయం 11.00 గంటలలోపు మమత వర్గం, రెబల్ వర్గం.. తమ పార్టీ పేర్లు, గుర్తను సూచిస్తూ ఈసీకి తెలపాలని కోరింది. దీంతో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ వర్గం.. తమ పార్టీ పేరు, గుర్తును ఎంపిక చేసుకుంది. ఈ మేరకు ఈసీకి మెయిల్ ద్వారా సమాచారమిచ్చినట్లు తెలుస్తోం ది. వీటిని పరిశీలించనున్న ఈసీ.. మమత వర్గానికి, రెబల్ వర్గానికి వేర్వేరుగా పార్టీల పేర్లు, గుర్తులను కేటాయించనుంది. అయితే, ఈసీ నిర్ణయాన్ని మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ పార్టీ గుర్తును తమకు కేటాయించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది.అయితే, ఈ నిర్ణయాన్ని రెబల్ గ్రూప్ సమర్థించింది. అక్టోబర్ 6న పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నిక జరగనుంది. ఇప్పుడు ఈసీ కేటాయించే గుర్తుపైనే మమత వర్గం అయినా.. రెబల్ గ్రూప్ అయినా పోటీ చేయాలి. టీఎంసీ పేరు, పూలు-గడ్డి గుర్తు ఉండదు.

## శుక్రవారం ప్రార్థనల వేళ పాకిస్థాన్ మసీదులో దారుణం.. 16 మంది మృతి



**పాకిస్థాన్:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్, కొహాట్ జిల్లాలోని ఓ మసీదులో శుక్రవారం నమాజ్ సమయంలో సంభవించిన శక్తిమంతమైన ఆత్మాహుతి పేలుడు తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దుర్ఘటనలో 8 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో భక్తులు తీవ్రంగా గాయపడ్డారు.కొహాట్ జిల్లాలోని ఓల్డ్ పోలీస్ లైన్స్ సమీపంలో ఉన్న మసీదులో శుక్రవారం ప్రార్థనలు (జుమా నమాజ్) జరుగుతుండగా ఈ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి మసీదు భవనంతో పాటు సమీపంలోని భవనాలు, దుకాణాలు దెబ్బతిన్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యాల్లో మసీదు శిథిలాల నుంచి గాయపడిన వారిని రక్షించే దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రాథమికంగా 8 మంది చనిపోయినట్లు వార్తలు వచ్చినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం మృతుల సంఖ్య 16కు చేరింది. వీరిలో ఐదుగురు పోలీసులు కూడా ఉన్నారు. 50 మందికి పైగా గాయపడటంతో సమీపం లోని ఆసుపత్రులకు తరలించారు.' రెస్క్యూ 1122' సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేపట్టారు. ఈ దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు.

## జిన్‌పింగ్‌కు బ్రెయిన్‌స్ట్రోక్? వైరల్ అవుతున్న ప్రచారంపై అసలు నిజమేంటి?

**బీజింగ్ :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆరోగ్య పరిస్థితిపై సర్వత్రా ఆందోళన మొదలైంది. ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందంటూ ప్రచారం జరుగుతున్నది. చైనా డెమోక్రటిక్ పార్టీ చైర్మన్ వాంజున్ షీ చేసిన పోస్టుతోనే ఈ ప్రచారం ఊపందుకుంది. 'బ్రిక్స్ సదస్సులో జిన్‌పింగ్‌కు స్వల్పంగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. స్పృహ కోల్పోయిన జిన్‌పింగ్‌ను వెంటనే విమానంలో చైనాకు తీసుకొచ్చారు. స్వాగత ఏర్పాట్లు లేకుండా




రహస్యంగా హెలికాప్టర్‌లో ఆర్మీ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు.ఇండియాలో అయితే అందరికీ తెలుస్తుందని.. అక్కడ ప్రథమ చికిత్స చేసి తీసుకొచ్చారు. ప్రస్తుతం జిన్‌పింగ్ ఆరోగ్య పరిస్థితి ఏంటో తెలియదు' అని వాంజున్ పోస్టులో తెలిపారు. బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతుండగా జిన్‌పింగ్ తూలినట్టు కనిపించారు. దీంతో మోదీ ప్రసంగం ఆపి.. అంతా బాగానే ఉందా అని అడిగినట్టు సమాచారం. మోదీ ఇచ్చిన విందుకు జిన్‌పింగ్ హాజరు కాకుండానే చైనా వెళ్లిపోయారు. అప్పటి నుంచే అనుమానాలు పెరుగుతున్నాయి.

# అమెరికాలో సిక్కు ట్రక్ డ్రైవర్‌పై కిరాతక దాడి.. 17 సార్లు కత్తితో పొడిచిన అపరిచిత వ్యక్తి

**అమెరికా:** అమెరికాలోని సౌత్ వైయోమింగ్ రెస్ట్ ఏరియాలో తీవ్ర దారుణం చోటుచేసుకుంది. పెన్సిల్వేనియా వైపు వెళ్తున్న ఓ సిక్కు ట్రక్ డ్రైవర్‌పై (సింగ్) అపరిచిత వ్యక్తి హఠాత్తుగా విరుచుకుపడి, కత్తితో తీవ్రంగా గాయపరిచాడు. వాష్‌రూమ్‌కు వెళ్లిన సమయంలో వెనుక నుంచి వచ్చిన దుండగుడు, ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా దాడి చేసి మెడ, ఛాతీ, పక్కటెముకలపై ఏకంగా 17 సార్లు కత్తితో పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో బయటకు వచ్చి కుప్పకూలిన ఆయనను స్థానికంగా ఉన్న ఒక హిస్పానిక్ కుటుంబం సమయస్ఫూర్తితో స్పందించి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది.ఈ దారుణ ఘటనపై స్పందించిన వైయోమింగ్ పోలీసులు 45 ఏళ్ల ఆండ్రూ క్రిస్ అనే వ్యక్తిని



అరెస్ట్ చేసి, ఆయనపై 'తొలి స్థాయి హత్యాయత్నం' కింద కేసులు నమోదు చేశారు. అయితే ఈ దాడి వెనుక ఉన్న అసలు కారణాలు, వ్యక్తిగత కక్షలా లేదా హేట్ క్రైమా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఇటీవల యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సోషల్ మీడియాలో "మిస్టర్ సింగ్.. మా రోడ్ల పైనుంచి వెళ్లిపోండి" అంటూ సిక్కు ట్రక్ డ్రైవర్లను ఉద్దేశించి పెట్టిన వివాదాస్పద పోస్ట్ కలకలం రేపిన కొద్దిరోజుల్లోనే ఈ ఘటన జరగడం గమనార్హం.ఈ కిరాతక దాడిని భారతీయ-అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. సిక్కు, దక్షిణాసియా అమెరికన్లను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ద్వేషపూరిత ప్రచారాలు, దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రభుత్వ వర్గాలు కూడా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com